

సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 4 నవంబర్ 2025

పేజీలు 11


గేట్ వే ఆఫ్ చిత్తూరు జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

రీసైక్లింగ్ ఇండస్ట్రీలకు ప్రోత్సాహం

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె. పట్టాభిరామ్



# డంపింగ్ యార్డు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై సమీక్ష

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని.. ఆయన ఆదేశాల మేరకు స్వచ్ఛత విషయంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా కృషి చేస్తున్నట్లు చైర్మన్ కె. పట్టాభిరామ్ చెప్పారు. సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛత విషయంలో ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం చెత్త సేకరణను మిగతా 5లో..

## తస్మాత్ జాగ్రత్త..

రెస్కోలో ఉద్యోగాలు కల్పిస్తామంటే నమ్మవద్దు

రెస్కో చైర్మన్ వీ.జీ ప్రతాప్ రాయ్

5 లో



## పిజిఆర్ఎస్‌కు ఫిర్యాదుల వెల్లువ

4 లో



అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న చిత్తూరు కలెక్టర్

## ఎపిఎస్పిడిసిఎల్ డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి శ్రీకారం



విద్యుత్ సమస్యలను వివరించిన 87 మంది వినియోగదారులు

4లో..



ఆర్టీసీలో ఏడు వేల మందికి

# పదోన్నతులు

ఏపీఎస్ఆర్‌టిసికి కార్మికులు, ప్రయాణికులు రెండు కళ్ళు లాంటివారు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

వివరాలు 5లో





# మహిళలు చరిత్ర సృష్టించారు..

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, కె.మురళీమోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మహిళా క్రికెట్ చరిత్రలో భారత మహిళా జట్టు చరిత్ర సృష్టించిందని జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. ఆదివారం జరిగిన మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ పోటీలో భారత మహిళా జట్టు విజయం సాధించి ప్రపంచ కప్ ను సొంతం మిగతా 2లో..

## తిరుపతి కలెక్టరేట్ వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి కొర్లగుంటకు చెందిన బండి వెంకటసుబ్బమ్మ కలెక్టరేట్ గేటు వద్ద సోమవారం ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. తన సొంత స్థలంలో ఇల్లు కట్టేందుకు ప్రయత్నిస్తుండగా ఓ రాజకీయ నాయకుడు అండతో కొంతమంది అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. అధికారులు స్పందించకపోవడంతో నిరాశకు గురై ఈ చర్యకు పాల్పడినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో సీఐ సునీల్ కుమార్ విచారణ ప్రారంభించారు.



2 లో

## ప్రొఫెసర్ అఘాయిత్యాలు అంతులేదా..!

పీజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థినులను వేధించిన వైనం

సైకాలజీ ప్రొఫెసర్పై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘాల నిరసన

ప్రొఫెసర్తో పాటు సీనియర్లు సైతం ర్యాగింగ్‌కు పాల్పడ్డారంటూ ఆగ్రహం

అర్ధరాత్రి వరకూ రెక్టార్ ఛాంబర్ను నిర్బంధించిన విద్యార్థులు

# ప్రొఫెసర్ అఘాయిత్యాలు అంతులేదా..!



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూలో అధ్యాపకుల తీరు మారలేదు. కూటమి ప్రభుత్వ ఏర్పడిన నాటి నుంచి విద్యార్థినులపై లైగింకవేదింపులు సృతి మించాయి. ఈ నేపధ్యంలో సోమవారం ఎస్వీయూ జరిగిన ఘటన విద్యార్థి లోకాన్ని భయభ్రాంతులకు గురిచేసింది. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు సైతం వర్సిటీలో ఏమి జరుగుతోందో అర్థకాక హుటా హుటీనా వర్సిటీకి చేరుకున్నారు. గత ఏడాదిగా వర్సిటీలో జరుగుతున్న పరిణామాలు చూస్తే భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

**ఆయనపై తక్షణం చర్యలు తీసుకోవాలి**

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డి విద్యార్థినీలపై వేధింపులకు పాల్పడుతున్నారని, సీనియర్ విద్యార్థుల కేత ర్యాగింగ్ చేయిస్తున్నారని నలుగురు విద్యార్థినీలు రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా పరిష్కరించేందుకు లేడీస్ హాస్టల్ వార్డర్లను పిలిపించి రాజ్ చేయాలన్న ప్రయత్నం జరిగినట్లు సమాచారం. విషయం తెలిసిన విద్యార్థి సంఘాలు రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని ఆందోళన ప్రారంభించాయి.

**రాజకీయ పావులు కదిపిన అధికారులు**

ఈ నేపథ్యంలో నూతన రెక్టర్ అప్పారావు బాధిత విద్యార్థినీలను తన ఛాంబర్ లోకి పిలిపించి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డితో రాజీ చేయించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థి సంఘాల నాయకులు రెక్టర్ ఛాంబర్ తలుపులు పగులగొట్టి లోపలికి దూసుకెళ్లారు. తరువాత రిజిస్ట్రార్, రెక్టార్లు విద్యార్థి సంఘాల నాయకులతో సమావేశమై చర్చించారు. సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేస్తూ తక్షణ చర్యలు తీసుకున్నారు. వీసీ ఢిల్లీలో ఉన్నందున రిజిస్ట్రార్ ఆయనతో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రొఫెసర్పై విచారణ కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనపై ఎస్పీకి కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

**ప్రొఫెసర్‌ను తక్షణం విధుల నుంచి తొలగించాలి**

ఢిల్లీ నుంచి బుధవారం వీసి వచ్చిన తర్వాత కమిటీ ఏర్పాటు చేసి ప్రొఫెసర్ విశ్వనాధ రెడ్డిని సస్పెండ్ చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనను విరమించాయి. ఈ ఆందోళన సందర్భంగా పోలీసులతో జరిగిన తోపులాటలో పలువురు మహిళా విద్యార్థి నాయకులు గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యూఐ, ఎన్ఎల్ఎస్ఏ, జిఎన్ఎస్, జేబీఎస్ఎఫ్, వైఎస్ఆర్సిపి నాయకులు రవి, అక్బర్, అశోక్, వినోద్, చలపతి, జెన్నె మల్లికార్జున, సుందర్ రాజు, ప్రేమ్ కుమార్, శివశంకర్ నాయక్, షేక్స, తిరుమలేష్, కుమార్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జన్మస్థల శివాలయంపై ఎందుకు ఈ సాధింపు చర్య

**– వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని అనుప్పల్లి పంచాయితీలో గల రేకలచేను గ్రామ సమీపంలోని జన్మస్థల శివాలయం పై కూటమి నేతలకు ఎందుకీ సాధింపు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం భక్తులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కూటమినేతలో వేల ఎకరాల ఆక్రమించుకుంటే పట్టించుకోని అధికారులు ప్రభుత్వ స్థలంలో శివాలయం ఉందనే ఆరోపణతో వేయడానికి నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు కులదొయడానికి కోర్టు అనుమతించిందంటూ నోటీసులు ఇవ్వడం భావ్యంకాదన్నారు ఓటమినాయకులు మతాల మధ్య చిచ్చుపెట్టి గ్రామాల్లో ఘర్షణ వాతావరణం నెలకొల్పుతుందన్నారు దేవాలయాన్ని పడగొట్టాలని ఆలోచనలను భావ్యం కాదన్నారు. అధికారులు కూటమినేతల ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, కానాల శంకర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, సిద్ధారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దేవరాజు రెడ్డి, జేజి రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎద్దుల చంద్రారెడ్డి, చంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## మహిళలు చరిత్ర సృష్టించారు..

చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం చిత్తూరు విజయం డిగ్రీ కళాశాల వద్ద కళాశాల విద్యార్థులతో కలిసి విజయోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని.. 40 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత మహిళల జట్టు ప్రపంచ కప్ గెలవడం మహిళా లోకానికి ఎంతో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. భారత మహిళా జట్టు చరిత్రను తిరగరాసి ప్రపంచ కప్ ను గెలిచిందన్నారు. ఈ విజయం ఎంతోమంది మహిళలు, బాలికలు క్రీడల వైపు ఆసక్తి పెంచేలా చేసిందన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కే మురళీమోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తేజోమూర్తి, శైలజ, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలలో కార్తీక సోమవారం పూజలు



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో ఉన్న శివాలయాలలో కార్తిక సోమవారం సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. మహిళలు దీపారాధన శివాలయాలలో నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైఎస్సార్సీపి బలోపేతానికి కృషి చేయాలి

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో వైఎస్సార్సీపి బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషిచేయాలని వైకాపా మున్సిపల్ అధ్యక్షుడు హఫీజ్ కోరారు.సోమవారం మున్సిపాలిటీ లోని 7వ వార్డుకు సంబంధించి ఎమ్మెల్సీ భరత్ ఆదేశాలతో నూతన కమిటీల ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి తగినగుర్తింపు లభిస్తుందన్నారు. కాగా 7 వార్డు అధ్యక్షులుగా నాగరాజు , ఉపాధ్యక్షులుగా వి. కృష్ణ, టీ. మునీంద్రా, నరేష్, సోషల్ మీడియా అధ్యక్షులు రాజా ను ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు మునిరాజు, కౌన్సిలర్లు మోహన్ రామ్, మణి, రాజ్కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ న్యాయం చేస్తుంది

**- నెలబల్లి పిఏసిఎస్ ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి ప్రమాణ స్వీకారం సభలో ఎమ్మెల్యే**





**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అటు అభివృద్ధి ఇటు సంక్షేమంమే ధ్యేయంగా అహర్నిశలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నాడని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. నెలబల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి పార్టీకి ఎంతో సేవ చేశారని ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషదాయకమని ఆయన దొరవారిసత్రం మండలంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం ఆయన సేవలు పార్టీకి ఇంకా అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. పిఏసిఎస్ డైరెక్టర్లుగా సంచి విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం చేశారు. పై కార్యక్రమంలో మాజీ ఎంపీ,ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, చెంగాలమ్మ ఆలయ మాజీ చైర్మన్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, తెదేపా దొరవారిసత్రం మండలం అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, సూళ్లూరుపేట ఏఎంసి ఆకుతోట రమేష్, కందల కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు సర్వం సిద్ధం

**అర్హులైన వ్యవసాయదారులకు, ప్లాటుదారులకు ప్లాట్లు కేటాయింపులు జరుగుతాయి జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబందిత అధికారులతో కలిసి జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక కల్లెక్టరేట్ లలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు సంబందిత అధికారులు, ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు సర్వం సిద్ధమని, అర్హులైన వ్యవసాయదారులకు ప్లాటుదారులకు ప్లాట్లు కేటాయించపడతాయన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సర్వం సిద్దమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు తుడా యంత్రాంగం జిల్లా యంత్రాంగంతో సమన్వయ పరచుకొని సిద్ధం అవుతున్నారన్నారు, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. లే అవుట్ డెవల ప్మెంట్ పనులను సంబందిత అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని తుడా మరియు రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, ల్యాండ్ అండ్ సర్వే సహాయ సంచాలకులు అరుణకుమార్, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి రాం కుమార్ తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, వాసుదేవనాయుడు ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, తుడా సర్వేయర్ దేవానంద్, గ్రామ సర్వేయర్లు,ఏ ఈ సీ ఓ ఎమ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి సంపాదనను నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విరాళం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం చైర్మన్ బిఎంకె రవిచంద్ర బాబు కుమార్తె డాక్టర్ బి.ఆర్ నైషి తన మొదటి నెల ఇంటర్న షిప్ జీతం రూ. 10,333 ఎన్సిబి ప్రసన్న తిరుపతి గంగమాంబ నిత్య అన్నదాన సేవ ట్రస్ట్ నకు డొనేట్ చేశారు. వారు మాట్లాడుతూ తనకు ఉద్యోగం వచ్చిన వెంటనే మొదటి జీతాన్ని పది మంది పేదవారికి భోజనం పెట్టే నారా చంద్రబాబు నాయుడు పేరు మీద అమ్మవారి నిత్య అన్నదాన సేవ ట్రస్ట్‌కు ఇస్తానని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆ మొక్కుబడిని ఇవాళ తీర్చుకున్నాని తెలిపారు.



# రాజ్యాంగం పట్ల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**కుప్పం, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో విద్యాశాఖ మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించి అందులో ప్రతిభ చూపిన వారిని జిల్లా రాష్ట్రస్థాయికి పంపించే కార్యక్రమం చేపడుతుంది. ఇందులో భాగంగానే కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన ఆసక్తి గల విద్యార్థులకు కుప్పం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీలలో గుడుపల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ లో 10 వ తరగతి చదువుతున్న బి.నేత్రావతి, జి.శృతి లు ఎంపిక కాగ, కుప్పం నుండి టీ సదుమూరు జడ్పీహెచ్ఎస్ లో 10 తరగతి చదువుతున్న వి.లోకేష్ ఎంపికయ్యారని తెలిపారు. ఇందులో ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి అక్కడ నుంచి రాష్ట్రస్థాయికి పంపనున్నారు. రాజ్యాంగ దినోత్సవం అయిన నవంబర్ 26న గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఎంఈఓ రాజారామ్, గుడుపల్లి ఎంఈఓ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, సి ర్ పిలు పాల్గొన్నారు.

# మొగిలి గ్రామ సచివాలయం తనిఖీ

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** మండలంకు సంబంధించిన మొగిలి గ్రామ సచివాలయంలో అకస్మాత్తుగా రాష్ట్ర ఆయుష్మాన్ ఆరోగ్య వైద్య మందిరం టీం సందర్శించడం జరిగినది, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ నాగరాజా, రాష్ట్ర టీబి ఆఫీసర్, డాక్టర్ కిరణ్, జిల్లా ఎన్ సి డి సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు రాష్ట్ర టీం ఆఫీసర్స్ వారు మొగిలిగ్రామ సచివాలయంలో



రికార్డ్స్, హాజరు పట్టికలను, తనిఖీ చేసి తగు సూచనలు సలహాలు సిబ్బందికి ఇచ్చారు, మండల వైద్య అధికారి డాక్టర్ లోహిత్ హెల్త్ సిబ్బందికి పేషెంట్లు దగ్గర ఎలా మెలగాలి ఎలా మాట్లాడాలి క్లుప్తంగా వివరముగా వైద్య సిబ్బందికి సలహాలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీం డాక్టర్ సుబ్రమణ్యం, రాష్ట్ర హెచ్ డబ్ల్యు సి ప్రోగ్రాం ఆఫీసెస్ డాక్టర్ నాగరాజా, రాష్ట్ర టిబి ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ లోహిత్, ఎం ఎల్ పి హెచ్ అండ్ సి హెచ్ ఓ లు కుమారి, రవళి, హెల్త్ సూపర్వైజర్ రమాదేవి, పలమనేర్ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయశంకర్, హరి, ఏఎన్ఎం చంద్రిక, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్య దృష్టి సాధించాలి



**కార్వేటినగరం మేజర్న్యూస్:** ప్రతి సోమవారం ప్రజల నుంచి వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించాలని తాసిల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటినగరం మండలం తాసిల్దార్ కార్యాలయంలో 8 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. వీటిని త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లా యువజనోత్సవ పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలోఎల్ఎసీ రోడ్డులోని ఎమరాల్డ్స్ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో మంగళవారం ఉదయం 9 నుంచి నిర్వహించే జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలలో యువ కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సెట్విన్ సీఈవో పి.యశ్వంత్ ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. శ్రీవివేకానందస్వామి జయంతి సందర్భంగా ప్రతి ఏటా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు చేపడుతూ యువకళాకారుల ప్రతిభను మరింత పోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జిల్లా స్థాయి యువజనోత్సవంలో జానపద బృంద నృత్యాలు, జానపద గీతాలాపన, కవిత్వం, కథ రాయడం, పెయింటింగ్, వివిధ సాంస్కృతిక పోటీలు ఉంటాయని తెలిపారు. 15 నుంచి 29 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ యువకులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభా పాటవాలను చాటాలని కోరారు. ఇందులో పాల్గొనే యువతీ యువకులు తమ పేరు, పుట్టిన తేదీతో పాటు ఆధార్ కార్డు జీరాక్స్ కాపీలు, పోటీలో పాల్గొనే అంశాలతో తమ పేర్లను పోటీలు నిర్వహించే కళాశాల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ యువజనోత్సవ పోటీలలో యువతీ యువకులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 8341111687ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

# నైపుణ్య అభివృద్ధిపై విద్యార్థులకు శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇన్క్యుబేషన్ ఆధ్వర్యంలో పీఎం ఉష పదకొండవ భాగంగా ఆ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థుల కోసం అనుకరణ, ఆచరణాత్మక ప్రదర్శనతో కూడిన కార్యక్రమం కల్పనా చావ్లా భవనం, సైన్స్ బ్లాక్ 2 లో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం నేటి నుంచి ఈనెల 7 తారీఖు వరకు రోజులపాటు కొనసాగించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సి.వాణి విద్యార్థులకు పీఎం ఉషా మీరు కార్యక్రమ లక్ష్యాలు, ఆధారిత విద్య ప్రాముఖ్యత, శాస్త్రీయ నైపుణ్యాల అభివృద్ధి పరిశోధనా దృష్టికోణం గురించి వివరించారు. విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకుంటూ ముందుకు సాగాలని ప్రోత్సహించారు. పియం ఉషా కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఎం.విద్యావతి,డా.శోభారాణి తుంగా హాజరై ఎస్టియం రంగంలో ఉన్న అవకాశాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది. శాస్త్రం, ఇన్నోవేషన్ పరిశోధన రంగాలపై ఆసక్తి పెంపొందించేలా ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషించింది. ఈ కార్యక్రమం చేపట్టిన నిర్వహణలను విసి ప్రొఫెసర్ వి.ఉమ, ప్రొఫెసర్ రిజిస్టర్ ఎన్.రజని అభినందించారు.

# సమాజ సేవలో ముందుండాలి

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్న్యూస్:** సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందుండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చెప్పారు. సోమవారం కుప్పం కడ కార్యాలయంలో పి- 4 కార్యక్రమంలో భాగంగా మేఘ ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) వారు కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామంటూ ముందుకు రావడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా రామకుప్పం సిఆర్ పీ లకు దత్తత విషయం పై అవగాహన కల్పించేందుకు కుప్పం కడ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు 75 వసంతాలలో కూడా సమాజం, ప్రజాసేవ ముందుండి రాష్ట్రానికి సేవ చేస్తున్నారని ఆయన చూపిన దోవతో చాలా పెద్ద పెద్ద సంస్థలు కుప్పంకు వచ్చి గ్రామీణ పేద జనాన్ని ఆదుకోవడానికి దత్తత తీసుకొనే కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే మేఘ ఇంజనీరింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) వారు రామకుప్పం మండలాన్ని దత్తత తీసుకున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ దేశం తమకు ఏమి చేసిందనే...ఆలోచన విడిచి తాము దేశానికి ఏమి చేయాలి... అనే ఆలోచనకు రావాలన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం అభివృద్ధిలో దాతల సహకారం కూడా కావాలని పిలుపు ఇవ్వడంతో దాతలు ముందుకొస్తున్నట్లు చెప్పారు. మేఘ ఇంజనీరింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్)రామకుప్పంలో చేపట్టే కార్యకలాపాలకు మనమందరం సహకరించి అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ ,కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ,కుప్పం మున్సిపల్ అధ్యక్షుడు వెంకటేష్ , బిజెపి ఇన్ చార్జ్, రెస్కో డైరెక్టర్ తులసినాథ్,జనసేన అధ్యక్షుడు, కాణిపాకం డైరెక్టర్ నరేష్, ఎక్స్ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ దాము, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి పై దృష్టి పెట్టండి : టీడీపీ నాయకులు



**వాకాడు, మేజర్న్యూస్:** మండల పరిధిలోని అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల టిడిపి కమిటీ ఎంపీడీవో సాయిప్రసాద్ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోని మండల టిడిపి కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఉచ్చూరు లక్ష్మీప్రసాద్ రెడ్డి, టీడీపీ నాయకులు జనార్దన్ రెడ్డి లు ఎంపీడీవో సాయిప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని టిడిపి ప్రభుత్వం ద్వారా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు, ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు లో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని వారు తెలిపారు, తుఫాన్ కు ముందే బాధితులకు రేషన్ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయ మన్నారు, అదేవిధంగా మండలంలోని పలు విషయాలు ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు.

# భారత మహిళల తొలి ప్రపంచ కప్ మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు

**: తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష**

**తిరుపతి, రెవెన్యూ, మేజర్న్యూస్:** తిరుపతి పద్మావతి పురం పార్టీ కార్యాలయంలో సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, పార్టీ నగర మహిళా విభాగం అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మేయర్ మాట్లాడుతూ భారత ప్రపంచ ప్రపంచకప్ మహిళలు లో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శన తో సమష్టి గా రాణించి ఫైనల్ లో గొప్ప విజయాన్ని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టు కు అభినందనలు, శుభాకాంక్షలు. భారతీయులందరూ ఈ ప్రదర్శన చూసి పులకించిపోయారు. ప్రత్యేకించి ఈ విజయం దేశంలోని ప్రతి మహిళకు, బాలికకు గర్వ కారణం, స్ఫూర్తి దాయకం. ప్రపంచానికి భారత శక్తి ఏమిటో చాటి చెప్పిన శుభ సందర్భం. దేశ మహిళా క్రికెట్ రాబోయే రోజుల్లో ఓ మేలి మలుపు తిరగడానికి ఈ అద్భుత విజయం పనిచేస్తుంది. రాబోయే రోజుల్లో ఈ విజయం పరంపర కొనసాగాలని కోరుకొంటూ కెప్టెన్ హర్మాన్ ప్రీత్ కౌర్ కు, మిగతా జట్టు సభ్యులకు నా అభినందనలు తెలియ జేస్తున్నాం. ఈ వేడుకల్లో మేయర్ డాక్టర్ శిరీష తో పాటు మహిళ కార్పొరేటర్లు కోటేశ్వరమ్మ, ఆరణి సంధ్య, ఆదిలక్ష్మి, రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ మహిళలు, నగర మహిళా విభాగం నాయకురాలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# హిందూ శ్మశాన వాటిక స్వర్గదామంను ప్రారంభించిన ఎమ్మెల్యే పాశిం



**కోట, మేజర్న్యూస్:** కోటలో ప్రభుత్వ, దాతల సహకారంతో 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన హిందూ స్మశాన వాటిక స్వర్గధామంను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్థానిక టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్గదాం నిర్మాణానికి కృషి చేసిన కమిటీ సభ్యులకు, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. కోట అంటే మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. తనకు రాజకీయ పెట్టింది నల్లపరెడ్డి కుటుంబమేనని వారికి ఎప్పుడు వినపడే ఉంటారన్నారు. కార్యక్రమంలో కోట గ్రామ సర్పంచి ఇండ్ల వెంకటరమణమ్మ, టిడిపి నాయకులు నల్లపరెడ్డి జగన్ మోహన్ రెడ్డి,నల్లపరెడ్డి వినోద్ రెడ్డి, ఎస్.కె జలీల్ భాషా, పలగాటి భాస్కర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, ఏఎంసీ దారా ప్రమీల, ఎంపీటీసీలు దారా సురేష్, శంషుద్దీన్, మోబిన్ భాష పాల్గొన్నారు.

# శివాలయం ఆలయం ప్రదోష పూజ



**కార్వేటినగరం మేజర్న్యూస్:** సుద్దగుంట సమీపం నగరం చెరువు వద్ద వెలసిన శ్రీ విశిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయం నందు నందీశ్వరునికి ప్రదోష పూజలి, శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివ స్వామికి, ఉత్సవమూర్తుల వారికి అభిషేక పూజలు, కార్వేటినగరం చెందిన పోకల కృష్ణవేణి సోమనాథ్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పాలాభిషేకం, సుగంధ ద్రవ్యంలతో అభిషేకాలు వైభవంగా జరిగినది. ఉత్సవమూర్తులను గుడి చుట్టూ ప్రదక్షణ చేయడం జరిగినది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, ఉపాధ్యక్షులు కృష్ణస్వామి రాజు, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, ఉప కోశాధికారి ప్రసాద్ యాదవ్, సుబ్బరాయల్ యాదవ్, మునిస్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయము, గూడూరు

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

టెండరు నోటీసు: **Roc.No. 1413/2025/E1** తేది: **04.11.2025**

గూడూరు పురపాలక సంఘ (తిరుపతి జిల్లా) పరిధిలోని 8వ వార్డు, 34వ వార్డు, నెల్లటూరు లలో సాధారణ నిధులతో అంచనా వ్యయం రూ.17.10 లక్షలతో 4 పనులకు **(IFB No: 70/E1/ 2025 to 73/E1/2025)** టెండర్లు మొదటి పిలుపు పిలవడమైనది మరియు సాధారణ నిధులతో సుమారు రూ.5.00 లక్షల అంచనా విలువ గల ఒక పనికి గాను **(IFB No: 65/E1/2025 (3rd call))** టెండరు మూడవ పిలుపు పిలవడమైనది. సదరు పనులకు టెండర్ షెడ్యూలు ప్రారంభ తేది 04.11.2025 ఉదయం 10.30 గంటల నుండి మరియు బిడ్ దాఖలు చేయడానికి చివరి తేది: 20.11.2025 సాయంత్రం 3.00 గంటల వరకు ఇతర పూర్తి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అయిన **www.apeprocurement.gov.in** వెబ్‌సైట్‌లో చూడవచ్చు. మరిన్ని వివరాలకు **ఫోన్ నెం. 9885439447, 9100890511**ను సంప్రదించగలరు.

**సం/- కమిషనర్, గూడూరు పురపాలక సంఘం**

# ఏపీఎస్పీడీసీఎల్ డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి శ్రీకారం

**విద్యుత్ సమస్యలను వివరించిన 87 మంది వినియోగదారులు**

**సమస్యల సత్వర పరిష్కారానికి నోడల్ ఆఫీసర్ల నియామకం**

**ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్) వినూత్నంగా డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించే ఈ మొట్టమొదటి కార్యక్రమాన్ని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 87 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయవిద్యుత్ కనెక్షన్ల మంజూరు, గృహాలపై వెళ్ళే విద్యుత్ లైన్లు,పాఠశాల ప్రాంగణంలో వున్న విద్యుత్ లైన్ల మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్లను మార్చడంలో జాప్యం, లో-ఓల్టేజ్ సమస్యతో విద్యుత్ పరికరాలు కాలిపోవడం, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం,విద్యుత్ లైన్లు/స్తంభాల మార్పిడి, కాలిపోయిన మీటర్‌ను మార్చడం, విద్యుత్ లైన్లకు దగ్గరగా చెట్ల కొమ్మలు వుండడం, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ సమస్యలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ సంస్థ పరిధిలో వినియోగదారుల సమస్యలను స్వయంగా తెలుసుకోవాలనే ధ్యేయంతోనే కార్పొరేట్ కార్యాలయంలో మొట్టమొదటగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. సంస్థ పరిధిలోని 9జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక చీఫ్‌జనరల్ మేనేజర్/ జనరల్ మేనేజర్ స్థాయి అధికారిని నోడల్‌ఆఫీసర్‌గా నియమించినట్లు తెలిపారు. నోడల్ ఆఫీసర్లు ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, అవి పరిష్కారమయ్యే వరకు స్వయంగా పర్యవేక్షిస్తారన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ఆయా ప్రాంత జెఎల్ఎం నుంచి సూపరింటెండింగ్ ఇంజనీర్‌స్థాయి అధికారుల వరకు పనితీరు మరింత మెరుగవుతుందన్నారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్‌శాఖ టోల్ ఫ్రీ నంబర్లు 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థడైరెక్టర్ (ప్రాజెక్ట్స్అండ్ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్ డి) కె.గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె.రామమోహన్ రావు,చీఫ్ జనరల్ మేనేజర్లు పి.హెచ్. జానకిరామ్, జె.రమణాదేవి, కె.ఆదిశేషయ్య, యం.ఉమాపతి, యం. మురళీ కుమార్, జనరల్‌మేనేజర్లు సి.హెచ్.రామచంద్రరావు, జి.చక్రపాణి, డి.సురేంద్ర రావు, పి.భాస్కర్ రెడ్డి, డి.జగదీష్, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రీ, కొడుకు మృతి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి చెందిన ఘోరమైన ఘటన మండలంలోని నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి గుర్రపుతోట వద్ద చోటు చేసుకుంది.సమాచారం అందుకున్న నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు, స్థానిక ఎస్సై కె.నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వైపు ద్విచక్ర వాహనంపై తండ్రి కొడుకు వెళ్తున్నారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న బైక్ ముందు వస్తున్న లారిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రి ఉలస సుబ్రహ్మణ్యం (31)అక్కడికక్కడికే దుర్మరణం చెందగా కొడుకు ఉలస రూపేష్ (9) పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రూపేష్ మరణించాడు. మృతి చెందిన వారు శ్రీకాళహస్తి పట్టణంలోని తెట్టు వాసులుగా గుర్తించారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతినికి భార్య, ఒక కుమార్తె కలరు.




# మహిళా కమిషన్ మహిళలకు అండగా ఉంటుంది

**రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డా. షేక్ రోకేయా బేగం**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మహిళలకు అండగా మహిళా కమిషన్ పనిచేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డా.షేక్ రోకేయా బేగం పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం చిత్తూరులోని సీతమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన దారుణ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డా. షేక్ రోకేయా బేగం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ మహిళా కమిషన్ చిత్తూరులోని సీతమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన దారుణ ఘటన విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, విద్యార్థుల శ్రేయస్సు ప్రతి విద్యా సంస్థలో నిర్ధారించబడేలా భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూసేందుకు కృషి చేస్తామని తెలిపారు.సీతమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన దారుణ ఘటనలో ఈ కళాశాలలో ఎన్.నందినీ రెడ్డి బి.టెక్ (ఇసిఇ), మూడవ సంవత్సరానికి చెందిన విద్యార్థిని ల్యాబ్ పరీక్షకు రికార్డులు సబ్మిట్ చేయలేదని అడగగా నేను నా కుటుంబ సభ్యులతో చెన్నైకి వెళ్లి రావడం జరిగినదని తెలుపగా అందుకు ల్యాబ్ పరీక్షకు అనుమతి ఇవ్వకపోవడం, ఆత్మహత్యాయత్నం ఘటనపై విచారణ కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. ఈ ఘటన తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళాకమిషన్ సభ్యురాలు చిత్తూరులోని సీతమ్స్ ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించి, ఘటనకు దారితీసిన వాస్తవ పరిస్థితులను పరిశీలించి కళాశాల నిర్వహణ, అధ్యాపకులు, సంబంధిత సిబ్బందితో మాట్లాడి, విద్యార్థిపై వారి ప్రవర్తన వ్యవహార తీరును ఘటనకు దారి తీసిన పరిస్థితులను పరిశీలించి నివేదికలను కమిషన్ దృష్టికి తీసుకొని వెళ్లారన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు మహిళా కమిషన్ అండగా ఉంటుందన్నారు. అనంతరం చిత్తూరు పట్టణంలోని సంజీవ్‌నగర్ గాంధీగురుకుల పాఠశాలను సందర్శించారు పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం చిత్తూరు పట్టణంలోని జైళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదుల వెల్లువ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతిసోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజాసమస్య పరిష్కారవేదిక కార్యక్రమానికి ఎన్నడూ లేనివిధంగా 380 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సారథ్యంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులు సత్వరం పరిష్కారం కావడంతో జిల్లావ్యాప్తంగాప్రజలు తమ సమస్యల పరిష్కారం కలెక్టరేట్లో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి రావడం జరుగుతోంది. జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమంతో పాటు మండల స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికపై జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులను సైతం ఫిర్యాదుల పరిష్కారంపై నివేదిక ఇవ్వమనడంతో సమస్యల పరిష్కారం పుంజుకుంది. ఈ క్రమంలో పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ప్రజలలో నమ్మకం ఆదరణ పెరిగింది. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్రపాడేల్, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మీ, కుసుమకుమారి, చిత్తూరు ఆరీఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కుప్పం ప్రజల సహకారంతో పట్టణాన్ని రాష్ట్రంలో ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**కుప్పంలో పర్యటించిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పర్యటనలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ ని స్థానిక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి సాదరంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడా పిడి వికాస్ మరమ్మత్, మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులతో కలిసి చైర్మన్ 11వ క్లస్టర్ పరిధిలోని 9వ వార్డు మోడ్రన్ కాలనీ ప్రాంతంలో పర్యటిస్తూ, అక్కడి డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. భవిష్యత్తులో డంపింగ్ యార్డ్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి చేపట్టవలసిన ఆధునిక కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష జరిపారు.స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా కుప్పం మునిసిపాలిటీలో శుభ్రతా ప్రమాణాలను పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని చైర్మన్ తెలిపారు. కుప్పం ప్రజల సహకారంతో పట్టణాన్ని రాష్ట్రంలో ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడా అడ్వైజరీ కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం



వెంకటేష్, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ వెంకటేష్, నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, కుప్పం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి నరేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, 9వ వార్డు టిడిపి అధ్యక్షులు అల్లా బకాష్, బూత్ ఇన్చార్జి గని, డీకే.పల్లి గ్రామ పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ టి.కె. సోమశేఖర్, టిడిపి నాయకులు పరమసముద్రం ప్రతాప్ సింహా, వెంకటరమణ (నాను), శాంతిపురం కందస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

(మొదటిపేజీ తరువాయి)



పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, చెత్త పన్నులు వసూలు చేసినా రాష్ట్రంలో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను అలానే వదిలేశారన్నారు. చిత్తూరు నగర పరిధి లోని డంపింగ్ యార్డులో 16 ఎకరాల్లో పెరుకపోయిన వ్యర్థాలను తొలగించే పనులు రూ.13 కోట్లతో చేపడు తున్నట్లు వివరించారు. డిసెంబర్ 31 కల్లా పనులు పూర్తి చేసి, వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగిస్తామని, జనవరి నుంచి ఏపీ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తా మన్నారు. చిత్తూరు నగరంలో రోజువారీగా తయారవు తున్న సుమారు 65 టన్నుల వ్యర్థాలను ఏరోజుకారోజు ప్రాసెస్ చేసి రీసైక్లింగ్ చేసేలా చర్యలు తీసుకుంటామ న్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్లో రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నగర రూపురేఖలను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు కృషి చేస్తున్నారని.. మరింత అభివృద్ధి చేసేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా సహకరిస్తామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి చిత్తూరు నగరపాలక సంస్థకు 50 ఎలక్ట్రిక్ చెత్త తరలించే వాహనాలను అందిస్తామని, కంపాక్టర్లు, స్లీపింగ్ మిషన్లను మంజూరు చేస్తామన్నారు. చిత్తూరు జిల్లాను గేట్‌వే ఆఫ్ ఏపీగా అభి వృద్ధి చేస్తామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పారిశుధ్యనిర్వహణ అంత అస్తవ్యస్తంగా మారిందని, ప్రస్తుతం రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణలో గాడిలో పడుతున్నట్లు చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వ హించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, రాష్ట్ర మొదలియార్ కార్పొ రేషన్ చైర్మన్ త్యాగరాజులు, చంద్రప్రకాష్ పాల్గొ న్నారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. పురపాలకసంఘం పరిధిలో సింగల్‌యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె పట్టాభిరామ్ అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో బయో డీగ్రేడబుల్ కవర్లు, క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు తయారీ, సరఫరాపై దృష్టి సారించాలన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా మెప్మాతో సమన్వయం చేసుకొని డ్వాక్రా మహిళల ద్వారా క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగుల విక్రయాలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. నగరపాలక వాహనాల షెడ్డును అభివృద్ధి చేయాలని ఆదే శించారు. క్షేత్రస్థాయిలో తడి, పొడి చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అవగాహన కార్యక్రమాల కోసం వార్డు పర్యావరణ పారిశుద్ధ్య కార్యదర్శులతో ఏర్పాటుచేసిన గ్రీన్ అంబాసిడర్లతో మాట్లాడి క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్య క్రమాలను అడిగితెలుసుకున్నారు. త్వరలోనే యాప్ ద్వారా ర్యాగ్ పిక్కర్స్, స్క్రాప్ డీలర్స్, వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, రీసైకిల్ యూనిట్లను సమన్వయం చేసి ఇళ్ల నుంచి వ్యర్థాలను సేకరించే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చెత్త తరలించడానికి విద్యుత్ వాహనాలను, అందుబాటులోకి తెస్తున్నామని తద్వారా ఇంధన భారాన్ని తగ్గిస్తామన్నారు. త్వరలో హిందూపూర్‌లో ఈ కార్యక్రమా నికి శ్రీకారం చుడతామన్నారు. తుఫాన్లు, కొవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో అమూల్యమైనదన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి సీఎం, రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని.. కార్మికులందరికీ యాక్సిస్ బ్యాంక్ ద్వారా రూ.20లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ ర్యాంకింగ్స్‌లో మరింత మెరుగ్గా రాణించాలని, వచ్చే ఏడాది రాష్ట్రస్థాయిలో ఐదు లోపు, జాతీయ స్థాయి లో వందలోపు ర్యాంకు సాధించాలని నగరపాలక అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్ లు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, స్వచ్ఛాంధ్ర చైర్మన్ కె. పట్టాభిరామ్ పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





# ఆర్టీసీలో ఏడు వేల మందికి పదోన్నతులు

**ఏపీఎస్ ఆర్‌టిసికి కార్మికులు ప్రయాణికులు రెండు కళ్ళు లాంటివారు**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రివ చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఏపీఎస్‌ఆర్‌టిసికి కార్మి కులు- ప్రయాణికులు రెండు కళ్ళు లాంటివారు అనిరాష్ట్ర రవాణాశాఖ మంత్రి చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు నందు ఏపీఎస్‌ఆర్‌టిసి ఉద్యోగుల వైద్యశాల 54.51 లక్షలతో నిర్మించిన నూతన భవన సముదాయా న్ని మంత్రి ప్రారంభించారు. అక్కడ జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలసంక్షేమానికి నిరంతరం కృషి చేయుచు న్నాడని తెలిపారు. స్త్రీశక్తి అమలలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పటిష్టంగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆర్టీసీలు ప్రక్షాళనకి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగా 8 డిపోలకు సంబంధించి కొన్ని వేలమంది మంది ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారని, వారందరి ఆరోగ్యం దృష్ట్యా వైద్యశా లను ప్రారంభించామన్నారు. ఈహెచ్ఎస్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ రోజున తిరుపతి చిత్తూరులో సుమారుగా 14 కోట్ల రూపాయలతో ఏపీఎస్‌ఆర్టీసీకి సంబంధించిన డిస్పెన్సరీస్ ప్రారంభించా మన్నారు. ఈరోజు చైర్మన్, ఎండి సమక్షంలో ఇక్కడ చిత్తూరులో కూడా ఇప్పుడు సుమారు రూ.54.51లక్షలతో ఆర్టీసీ బస్సు ప్రాంగణంలోనే ఇది ఏర్పాటు చేసుకోవడం జరిగింది విశ్రాంతి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యసంరక్షణకు అత్యంత ప్రాధాన్తిస్తూ వారికి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు. ప్రస్తుతం చిత్తూరు బస్ స్టేషన్ నుండి రెండుకిలోమీటర్ల దూరంలో చేరుకోవడానికి వయ్య ప్రయాసలతో కూడుకొని మొదటి అంతస్తులు ఇరుకుగా, అసౌకర్యంగా ఉన్న పాత వైద్యశాల స్థానంలో చిత్తూరు ఆర్టిసి బస్టాండ్‌లో నిర్మించిన విశాలమైన నూతన భవనంలో ఈ వైద్యశాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ వైద్యశాలలో రోజుల సగటుకు ఈసీజీ 8మందికి, ల్యాబ్ టెస్ట్ 30 మందికి, డ్రెస్సింగ్ ఇద్దరికీ, ఇంజక్షన్‌లో పది మందికి ఇవ్వగలుగుతున్నారు. త్వరలో అన్ని డిపోలలో ఎలక్ట్రికల్ బస్సులు నడపడానికి చర్యలు చేపడుతామని, ప్రభుత్వం ఏర్పడినప్పటికి 16నెలల కాలంలో సుమారు 1450బస్సులు కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతల పుట్ట ఎమ్మెల్యే మురళీమోహన్, ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలరావు, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కె.నారాయణరావు, ఏపీఎస్‌ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఆర్టీసీ జోనల్ మేనేజర్ జోన్-4, పూలనాగరాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి రాము హాజరయ్యారు.



## కోటి సంతకాలతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం ఆయన స్థానిక వైసీపీ నాయకులతో కలిసి నాయుడుపేట మున్సిపాలిటీలోని 19, 20వార్డుల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ ఛైర్పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, పలువురు కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తస్మాత్ జాగ్రత్త... రెస్కోలో ఉద్యోగాలు కల్పిస్తామంటే నమ్మవద్దు

**రెస్కో చైర్మన్ వీ.జీ ప్రతాప్ రాయ్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో)లో ఉద్యోగాలు కల్పిస్తామని ఎవరైనా ప్రలోభాలు పెడితే నమ్మవద్దు అని రెస్కో చైర్మన్ వీజీ ప్రతాప్‌రాయ్ సోమవారం విలేకరులకు తెలిపారు. రెస్కో కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెస్కో సంస్థ కో-ఆపరేటివ్‌కు సంబంధించిందని ఇందులో ఉద్యోగాలు కల్పించడం అంటూ ఉండదన్నారు. కొంతమంది నిరుద్యోగులను రెస్కోలో ఉద్యోగాలు కల్పిస్తామంటూ లక్షల డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సోషల్ మీడియాలో కూడా ప్రచారాలు మొదలైందని ఇలాంటి వదంతులను ఎవరూ నమ్మవద్దని ప్రతాప్ చెప్పారు. రెస్కో సంస్థ కేవలం కుప్పం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడానికి ఏర్పాటు చేయబడిందని తమ పాలకవర్గం అందుకే కట్టుబడి ఉందని.. ఉద్యోగాలు అమ్ముకోవడం అంటూ జరగదు అన్నారు. కొంతమంది అధికార పార్టీ నాయకులు పేర్లు చెప్పుకొని నిరుద్యోగులకు వల వేసే ప్రక్రియ జరుగుతున్నట్లు తమకు సమాచారం ఉందని నిరుద్యోగులు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని హితవు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రమశిక్షణ అవినీతి రహిత పాలన అందించాలని లక్ష్యంతో ముందుకు పోతున్నారని.. ఆయన చూపిన మార్గంలోనే తాము కూడా నడుచుకుంటున్నట్లు చెప్పారు. గతంలో ఏదో జరిగిందని అలాంటి తప్పులు తాము చేయమని గట్టిగా నొక్కి చెప్పారు. నిజంగా ఉద్యోగాలు కల్పిస్తే నోటిఫికేషన్ విడుదల చేసి పేపర్ ప్రకటన ఇచ్చి తీసుకుంటామని ఉద్యోగాలను అమ్ముకోవడం అంటూ ఉండదన్నారు. ఈ విషయాన్ని నిరుద్యోగులు గుర్తించి మాయమాటలు చెప్పే వారి వలలో పడవద్దని పేర్కొన్నారు. దీని పై తాము పోలీసులకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. తమ పేరు చెప్పి.. పాలకవర్గ సభ్యుల పేర్లు వాడుకొని.. ఎవరైనా మీ దగ్గరికి వచ్చి డబ్బులు ఇస్తే రెస్కోలో ఉద్యోగులు ఇస్తామని చెప్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జీ, రెస్కో డైరెక్టర్ తులసీనాథ్, డైరెక్టర్లు అనసూయమ్మ,ఆర్ముగం, శివ, అమీర్ బాషా, బాలగంగాధర్ , ముని వెంకటప్ప, చలపతి, హరహరన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ అప్పారావు సేవలు ప్రశంసనీయం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ నూతనంగా రెక్టార్గా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు వర్సిటీకి చేసిన సేవలు ప్రశంసనీయమని అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి కొనియాడారు. ఎస్వీయూ రెక్టార్గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ అప్పారావును సోమవారం తిప్పారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాడమిక్ అచీవ్మెంట్తో పాటు యూనివర్సిటీ పరిపాలనలో డిఓఏ డైరెక్టర్, సీడీసీ డీన్, 15 నెలల పాటు ఇన్చార్జి వీసీ క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహించిన ఆచార్య అప్పారావు రెక్టార్ నియామకం కావడం ఆనందదాయకమన్నారు. భవిష్యత్తులో ఆయన ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. రెక్టార్ ను కలిసిన వారిలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిజయ కుమార్ బెహరా, సెక్రటరీ ఆర్ లక్ష్మిప్రసన్న ఉన్నారు.

## ఎస్పైని కలిసిన రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్



**బివెన్ కండ్రిగ, మేజర్‌న్యూస్:** ఇటీవల బీఎన్ కండ్రిగ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై హరిప్రసాద్ ను మాజీ సర్పంచ్ రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాష్ట్ర వైసీపీ చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి బొప్పన తిలక్ బాబు ఆధ్వర్యంలో ప్రచార కమిటీ అధ్యక్షులు శివ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ ను శాలువాతో సత్కరించారు.గతంలో వరదయ్యపాలెం ఎస్సైగా సమర్థవంతంగా పనిచేసి, సమీప మండలం బీఎన్ కండ్రిగ మండల ఎస్సైగా రావడం హర్షణీయమని వారు ఎస్సై హరిప్రసాద్ కు అభినందనలు తెలిపారు.

## గ్రామ ప్రజలకు వరంగా మారిన విలేజ్ క్లినిక్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్య సదుపాయాలు అందించాలని ప్రభుత్వ సంకల్పంతో ప్రారంభించిన విలేజ్ క్లినిక్లు ఇప్పుడు ప్రజలకు ఆశీర్వాదంగా మారాయి. స్థానిక గుడిపాల మండల కేంద్రంలో కమ్మ తిమ్మయ్య పల్లి గ్రామంలో విలేజ్ క్లినిక్ కార్యక్రమాన్ని డాక్టర్ రశ్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు గర్భిణీలు చిన్నారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని డాక్టర్ రశ్మిత తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ప్రతి గ్రామ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వడమే మా లక్ష్యం అని, ప్రతి కుటుంబానికి ఆరోగ్యం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం గోపి ద్వారా సుమారు 80 మంది పరీక్షించడం సరైన సమయంలో మందులు వాడాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత, శిల్ప ఏఎన్ఎం, కాంచన, సరళ, ఆశా వర్కర్, శివగామి, మరియు 104 సిబ్బంది ప్రవీణ్ పాల్గొన్నారు.

## సరిపడ యూరియా ఉంది ఆందోళన వద్దు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులందరికి సరిపడ యూరియా ఉందని రైతులు యూరియా పట్ల ఆందోళన చెందకండి అని టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు.మండలంలోని పునబాక సచివాలయం పరిధిలోని రైతులకు యూరియా పంపిణి కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యురాలు డా. నెలవల విజయ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియాను అందిస్తున్నామన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలతో పాటు సొసైటీ గోడౌన్ లలో యూరియా అందుబాటులో ఉంచుతామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేలూరు హరి నాయుడు,తాళ్ల యుగంధర్ గౌడ్,పునబాక పోలయ్య పొలచురు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు కింద పడి
# గుర్తు తెలియని వ్యక్తి ఆత్మ హత్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధి లో తిరుపతి రైల్వేస్టేషన్ నుండి తూర్పుగా సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న 107, LC గేట్, హీరో హోండా షోరూమ్ ఎదురుగా నున్న "అప్ లైన్ "రైల్వే పట్టాలపై ఆదివారం రాత్రి రేణిగుంట నుండి తిరుపతి వైపు వెళ్తున్న గూడ్స్ రైలు కింద అకస్మాత్తుగా ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు సుమారు (45), వెళ్తున్న గూడ్స్ రైలు క్రింద దూరి ఆత్మహత్య చేసుకున్నట్లు లోకో పైలెట్ ఇచ్చిన సమాచారం పై తిరుపతి రైల్వేస్టేషన్ మాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని SV మెడికల్ కాలేజ్ మార్చురీకి తరలించి భద్రపరచడమైనది మృతుడువద్ద ఏలాంటి ఆచూకీ ఆధారాలు లభించలేదు 1)మృతుడు మెరూన్ రెడ్ కలర్ T షర్ట్,2) డార్క్ గ్రీన్ కలర్ ట్రాక్ ప్యాంట్ ధరించి ఉన్నాడు , సుంతి చేయించు కుని చూసుటకు ముస్లిం ల వున్నాడు చిరునామా. గుర్తింపు. ఆధారాలు లభించలేదు. ఎవరైనా గుర్తించిన యెడల తిరుపతి రైల్వే పోలీస్ వారిని సంప్రదించ వలసినదిగా కోరడమైనది



# నగర పాలక సంస్థ పరిధిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 9 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. ప్రశాంతి నగర్ చివర, గోవిందనగర్ వద్ద అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని, వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని, తన భర్త మరణించాడని పి. ఎఫ్. నగదు ఇప్పించాలని, తిమ్మినాయుడు పాలెంలో రోడ్లు, డ్రైనేజి కాలువలు నిర్మించాలని, అమిగోస్ అపార్ట్మెంట్ లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలు అడ్డుకోవాలని, దేవేంద్ర థియేటర్ శివాలయం వద్ద రోడ్డుపై ఉన్న గుంత పూడ్చాలని, మునిసిపల్ పార్క్ పక్కన పార్క్ చేసిన వాహనాలు తొలగించాలని, గరుడ వారధి పై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీయసుకోవాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన యుఎన్ విజన్ దౌత్యవేత్త

**- పరిశ్రమ-విద్య సమన్వయ వాతావరణంపై ప్రశంస**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మాస్కోలోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ ఇన్నవేషన్ నిపుణుడు, యుఎన్ విజన్ దౌత్యవేత్త జయ రాములు లింగుట్ల సోమవారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా శ్రీసిటీని సందర్శించారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతల గురించి వివరించారు. శాస్త్రీయ ప్రణాళిక, దార్శనిక నాయకత్వంతో రూపొందించబడిన శ్రీసిటీ, దాని ప్రాంతీయ సామర్థ్యాలను ప్రపంచ స్థాయికి చేర్చిందని ఈ సందర్భంగా డా.సన్నారెడ్డి పేర్కొన్నారు. ఐసీఎస్టీఐ, యునైటెడ్ నేషన్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో కలసి పరిశ్రమ-విద్యా సమన్వయ విధానాలను అభివృద్ధి చేయడం శ్రీసిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధిని ప్రశంసించిన జయ రాములు, 31 దేశాలకు చెందిన 245కుపైగా సంస్థలు ఇక్కడ స్థాపించబడటాన్ని అభినందించారు. అలాగే ఐఐఐటీ, క్రియా యూనివర్సిటీ, ఐఎఫ్ఎంఆర్ బిజినెస్ స్కూల్ వంటి విద్యాసంస్థలతో శ్రీసిటీ విద్యా రంగంలో కూడా విశేష పురోగతి సాధించడాన్ని ఆయన కొనియాడారు. శ్రీసిటీ, పరిశ్రమలు, ప్రభుత్వాలు కలిసి చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ద్వారా స్థానిక యువతకు పరిశ్రమలలో అవకాశాలు కల్పి స్తున్న తీరును ఆయన పరిశీలించారు.శ్రీసిటీలోని రష్య న్ కంపెనీ కూబిషెవ్ అజోట్ సహా పలు పరిశ్రమలని ఆయన సందర్శించి, పరిశ్రమ-విద్యా సమన్వయ అనుకూల అంశాలను పరిశీలించారు. అంతర్జాతీయ నైపుణ్య విశ్వవిద్యాలయం స్థాపనకు శ్రీసిటీ ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.బ్రిక్స్ ఐపిఎం, ఐబిబిసి సహాధ్యక్షుడు, యుఎన్జీఏ78 సమ్మిట్ కన్వీనర్, ఐయూసీఎన్ ఆసియా సభ్యుడు, యునా ఏపిటి ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయ రాములు, ప్రస్తుతం ఐసీఎస్టీఐ-యుఎన్ పర్యవేక్షణలో మహానందిలో తలపెట్టిన ఆసియా పసిఫిక్ వర్క్ స్టేషన్ స్థాపనకు నేతృత్వం వహిస్తున్నారు.

## టెన్నిస్ క్రీడాకారులకు బహుమతులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి విక్రమ్ టెన్నిస్ అకాడమీలో అండర్ 14 అండర్ 17 అండర్ 19 బాలబాలికలు అంతర్ జిల్లాలు లాన్ టెన్నిస్ 01/11/2025 న మొదలై 03/11/2025న ఘనంగా నిర్వహించారు. లాన్ టెన్నిస్ క్రీడా పోటీలు 69 వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ పోటీలు అండర్ 14,17, 19 ఇయర్స్ బాల బాలికలు లాన్ టెన్నిస్ క్రీడలకు 13 జిల్లాలు నుండి 390 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసినటువంటి విక్రమ్ టెన్నిస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి చంద్రశేఖర్, టిడిపి నాయకులు రవిబాబు రెడ్డి, టిడిపి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ బాబు రెడ్డి, సుధాకర్ , జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కిషోర్ , భార్గవి , వ్యాయామ ఉపాధ్యాయులు క్లాసిక్ టెన్నిస్ అకాడమీ కోచ్ వంశీ పాల్గొన్నారు.

## కారు ఢీకొని వృద్ధురాలుకు తీవ్ర గాయాలు



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** కారు ఢీకొని వృద్ధురాలు కు తీవ్ర గాయాలైన సంఘటన జాతీయ రహదారిలోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో సోమవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... రొంపిచెర్ల మండలం, గానుగ చింత గ్రామపంచాయతీ, జగడంవారి పల్లికి చెందిన ఎం.రాజమ్మ (67) రొంపిచెర్ల క్రాస్ రోడ్డు నుంచి అన్నమయ్య జిల్లా పీలేరు కు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా పీలేరు వైపు నుంచి కారు (ఏపీ 40 ఎఫ్ టి 4422) అతి వేగంగా వచ్చి వృద్ధురాలుని ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజమ్మ ఎడమ కాలు పూర్తిగా రెండుగా విరిగిపోయింది. అలాగే శరీరంపై పలు గాయాలయ్యాయి. గాయపడిన రాజమ్మ ను చికిత్స నిమిత్తం తిరుపతి జిల్లాలోని చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేశారు. ఆమెకు కాలు విరిగిడం తో చికిత్స కోసం పీలేరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కారు తిరుపతికి చెందిన సుధాకర్ దిగా రొంపిచెర్ల పోలీసులు గుర్తించారు. రొంపిచెర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. రొంపిచెర్ల క్రాస్ రోడ్డు లో ప్రతి నిత్యం ప్రమాదాలు జరుగుతున్న అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం నియోజకవర్గ సమన్వయకర్త



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలగంగాన పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కాళీమాత అమ్మవారి ఆలయ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి సోమవారం మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాళీమాత అమ్మవారికి నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మీ పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో నియోజకవర్గంలో దాదాపు 185 ఆలయాలు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిర్మించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు మాజీ డిప్యూటీ సీఎంకి, నియోజకవర్గ సమన్వయకర్తకి ప్రత్యేక వేద ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఎంపీపీ అనిత, మాజీ ఎంపీటీసీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవిందన్ ,స్థానిక సర్పంచ్ శేఖర్ , నేతలు ఆలీ షేర్, హేమరాజు, త్యాగరాజ రెడ్డి, చంద్ర రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, వాసు రెడ్డి, జయ శంకర్, నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిష్ మార్కెట్, పొదుపు మహిళా బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే పాశం



కోట, మేజర్ న్యూస్ : కోట గ్రామపంచాయతీలో సోమవారం శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ వద్ద ఫిష్ మార్కెట్ ను, పొదుపు మహిళా బ్యాంకు ను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. పై కార్యక్రమాల్లో ఎంపీడీవో దిలీప్ కుమార్, తాసిల్దార్ జయ జయ రావు, గ్రామ సర్పంచ్ ఇండ్ల వెంకట రమణమ్మ, వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దారా ప్రమీల, టిడిపి నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, పలగాటి భాస్కర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి,కోకొల్లు మధు యాదవ్, కోట పట్టణం 1,2,3 ఎంపీటీసీలు దారా సురేష్, మొబిన్ బాషా, షంషుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీసీ క్యాడెట్ల ఎంపిక




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2025-26 సంవత్సరానికి సంబంధించి డిగ్రీ తొలి ఏడాదిలో అడ్మిషన్ల పొందిన విద్యార్థులకు ఎన్సీసీలో చేరేందుకు ఆసక్తి కలిగి విద్యార్థులకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. తిరుపతి 5వ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అనూజ్ ఆధ్వా ఆధ్వర్యంలో సోమవారం ఎస్పీడబ్ల్యూలో సుమారు 300మంది విద్యార్థినులు పాల్గొనగా 63మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుహాసిని, హేమలత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ యూనియన్ అధ్యక్షులుగా ముత్తు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్ యూనియన్ అధ్యక్షులుగా ముత్తును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం సోమవారం జరిగింది. తిరుపతిలోనే యూత్ హాస్టల్ నందు, తిరుపతి జిల్లా శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో తిరుపతి జిల్లా ఎలక్ట్రానిక్స్ యూనియన్ అధ్యక్షులుగా ముత్తు, వైస్ ప్రెసిడెంట్ గా రామకృష్ణ, సెక్రటరీగా ధనుంజయ, జాయింట్ సెక్రటరీగా గిరి, ట్రెజరర్ గా నరసింహారెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్గా బాబును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికలకు సహకరించిన తిరుపతి జిల్లా యూనిట్స్ శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్ యూనియన్ సభ్యులకు, పుత్తూరు టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కొత్తగా ఎన్నికైన వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రత్యేక అలంకరణలోశ్రీ కొండమల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామినిసోమవారం ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు . ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామినిభక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వరల్డ్ కప్‌లో మహిళా క్రికెట్ జట్టు విజయం మహిళా లోకానికి గర్వకారణం : పులివర్తి సుధా రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రపంచ మహిళా క్రికెట్ క్రీడా పోటీలలో భారత్ మహిళా క్రికెట్ జట్టు విజయకేతనం ఎగురవేసి వరల్డ్ కప్ ను కైవసం చేసుకోవడం భారతదేశ మహిళలోకానికి గర్వకారణమని ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి, టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి కొనియాడారు. సోమవారం ఆమె మీడియాతో ఆదివారం జరిగిన ప్రపంచ క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో భారత్ మహిళా క్రికెట్ జట్టు ఉత్తమ ప్రతిభను కనబరిచి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. మహిళల ధైర్యం, క్రమశిక్షణ సంకల్పం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. దేశంలోని మహిళలు అన్ని రంగాలలో పురోభివృద్ధిని సాధిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రికెట్ వరల్డ్ కప్‌లో మహిళా క్రికెట్ జట్టు సాధించిన విజయం మహిళలందరిదని తెలిపారు.

## మాల మహానాడు రాష్ట్ర సభ పోస్టర్ విడుదల



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఈనెల 16వ తేదీ మదన పల్లెలో జరిగే రాష్ట్ర మాల మహానాడు సభ పోస్టర్ను పెద్దపంజాణిలో మండల అధ్యక్షుడు మంజునాథ్ ఆవిష్కరించారు. మండల తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాల మహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ పెద్దపంజాణి మండలంలోని మాల సోదరులు నవంబరు నెల 16వ తేదీ మదనపల్లెలో జరుగు రాష్ట్ర మాల మహానాడు మహాసభను జయప్రదం చేయాలన్నారు. మదనపల్లి లోని సిఎస్ఐ కమ్యూనిటీ హాల్‌లో జరిగే జిల్లా మహాసభలను మండలం నుండి అధిక సంఖ్యలో విచ్చేసి సభను జయప్రదం చేస్తారని ఆహ్వానిస్తూ ఈ పోస్టర్ను విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మాల మహానాడుజిల్లా ప్రచార కార్యదర్శి కె.తిప్పయ్య మండల యూత్ లీడర్ వెంకటేష్, నాయకులుడి.రంగప్ప ,కృష్ణప్ప నేర్నిపల్లి వెంకటరమణ, మీసాల జయప్ప, దాసనంపల్లి శివయ్య, ప్రజాస్వామ్య నాయకులు పాల్గొన్నారు.

## మృత్యుంజయ స్వామికి విశేష పూజలు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారి మూలవిరాట్టుకు విభూతి, చందనం, తేనే, పన్నీరు తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరించి, హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## ఆలయాల అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేయండి : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆలయాల అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. చిత్తూరు నగర పరిధి లోని శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆలయాల పవిత్రతను కాపాడేలా కమిటీ పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్. చంద్రశేఖర్, సభ్యులుగా ఎస్ లావణ్య, ఎన్. శివకుమార్, వి శ్యామల, బిజి మురుగేష్, టి మాధవి, ఎం సురేష్, బివిఎన్ రాజేష్, ఎన్.ఎస్.ఇన్నవల్లి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బివిఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, జనసేన నాయకులు ఎ.కవిత, తెదేపా నాయకులు వెంకటేష్ యాదవ్, పచ్చప్ప, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సేవల కోసమే ధర్మకర్త మండలి పునరంకితం కావాలి

**- ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సేవల కోసమే ధర్మకర్తల మండల సభ్యులు పునరంకితం కావాలని నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి సూచించారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభ రాజు ఆధ్వర్యంలో జరిగిన ధర్మకర్తల మండల సభ్యుల ఆత్మీయ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హేమలత, డిసిసి బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, చందన స్రవంతి, అన్నఅనిత మాధవ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, కన్నయ్య నాయుడు, సతీష్ నాయుడు, గిరిబాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో టిడిపికి చేసిన సేవలను గుర్తించడం వల్లే ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పద్మనాభ రాజును వరించింది అన్నారు. అయితే ఆలయ పవిత్రను కాపాడటంతో పాటు చరిత్రలో గుర్తుండిపోయేలా ఆలయాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ధర్మకర్తల మండలిపై ఉందన్నారు.ప్రధానంగా ఆలయంలో స్వామి వారి దర్శనం సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్డు నిర్మించనున్న నేపథ్యంలో ఇల్లు తొలగింపు సంబంధించి పరిహారంగా 15 లక్షల రూపాయలను తక్షణమే ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ సమావేశానికి ట్రస్ట్ బోర్డు సభ్యులు జయంతి,కృష్ణయ్య యాదవ్,దేవి ధనశేఖర్ హేమంత్ కుమార్, హంస, కవిత, నెల్సన్ మండేల,శ్రీనివాసులు, నాగభూషణమ్మ, టిడిపి నాయకులు మస్తాన్,శివ కుమార్ నాయుడు మునస్వామి యాదవ్,నరేంద్ర,మురళి( చికెన్ చిన్న), మునివేలు, శ్యాం ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సర్పంచులురవిరెడ్డి, రూబెన్, పృథ్విదేవిడ్, దిలీప్, దయ, భక్తులు పలువురు తదితరులు పాల్గొన్నారు.



## ఎంజీఎం స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సినీ హీరో నారా రోహిత్ దంపతులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు కొడుకు సినీ హీరో నారా రోహిత్ నేడు శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేశారు. ఈ సందర్భంగా హోటల్ ఎంజీఎం గ్రాండ్ లో ఆతిథ్యం స్వీకరించి ఎంజీఎం విద్యాసంస్థలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంజీఎం స్కూల్ ప్రారంభమై 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు వారి రాకతో లాంఛనంగా ప్రారంభమైంది. 2001 సంవత్సరాలలో అప్పటి శ్రీకాళహస్తి మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు చేతులు మీదుగా ఎంజీఎం స్కూల్ 2001లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నేడు రామ్మూర్తి నాయుడు కుమారుడు ఎంజీఎం స్కూల్‌కు విచ్చేయడం అదేవిధంగా మాజీ మంత్రి గోపాల కృష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి శాసన సభ్యులుగా నియమితులవ్వడం విశేషంగా అభివర్ణించారు. ఎంజీఎం స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు నడుమ అభివాదం చేస్తూ తమ అభిమానం నారా రోహిత్ విచ్చేసిన సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు కోలాహలంగా అరుపులతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు.

### నారా రోహిత్ దంపతులకు శుభాకాంక్షలు



సినీ హీరో నారా రోహిత్ దంపతులు వివాహం అనంతరం శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేశారు. వారికి తెలుగుదేశం నేత కన్నలి ప్రతాప్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 7న స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, టీటీడీ, ప్రైవేటు కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 7వ తేదీపైన నిర్వహించనున్నారు. ఈనెల 7వ తేదీ వరకు థర్డ్ ఫేజ్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగనుంది. దీంతో ఉన్నత విద్యామండలి ఈనెల 7వ తేదీపై టీటీడీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. జూన్, జూలై నెలల్లో డిగ్రీ అడ్మిషన్లు పూర్తి కావాల్సిన నేపథ్యంలో ఉన్నత విద్యామండలి నిర్లక్ష్యంతో నవంబర్ నెలలో సైతం డిగ్రీ అడ్మిషన్లు కొనసాగడంపై విద్యావేత్తలు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలలుగా డిగ్రీ అడ్మిషన్ల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులకు మరింత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉన్నత విద్యను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందనడానికి డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ నిదర్శనమని అటు తల్లిదండ్రులు, ఇటు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి అధ్యక్ష కార్యదర్శులకు జబ్బాల శ్రీనివాస్ సత్కారం



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్ :** సోమవారం సౌత్ ఇండియా ఓబీసీ అధ్యక్షుడు, షెఫర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ కురుబ,కురుమ,కురువ సంఘం అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్.మాధవ్, సంఘటన్ మంత్రి మధుకర్,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువా,మెమెంటోళ్లతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..గత నెల విజయవాడలో జరిగిన సౌత్ ఇండియా ఓబీసీ సెమినార్ విషయాలను,అందులో ఎవరెవరు పాల్గొన్నారు అనే విషయాలను వారు అడిగి తెలుసుకున్నారు అని ఆయన తెలిపారు. సౌత్ ఇండియా ఓబీసీ అధ్యక్షుడిగా తాను ఎన్నికైనందుకు తనను వారు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారని అన్నారు. అదేవిధంగా ఈరోజు రాష్ట్ర సచివాలయం నందు మంత్రి కవితమ్మను కలిసామన్నారు.తాము గత నెలలో నిర్వహించిన ఓబీసీ సమావేశం విశేషాలు తెలుసుకున్న ఆమె తనను అభినందించారన్నారు. తన కుమారుడిని వారందరికీ పరిచయం చేయగా వారు తన కుమారుడిని ఆశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నమ్మి అప్పారావు యాదవ్, చైతన్య కృష్ణ ఇతర బీసీలు పాల్గొన్నారని జబ్బాల శ్రీనివాసులు వివరించారు.

# వైభవంగా అగస్త్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**సింహా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన అగస్త్యేశ్వర స్వామి**

**మయూర వాహనంపై దర్శనమిచ్చిన సుబ్రహ్మణ్య స్వామి**

**వేదమంత్రాలు నడుమ విభూది అభిషేకం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తొండవాడ ఆనందవల్లి సమేత ఆగస్తేశ్వర స్వామి వారి శ్రీ రుద్రపాదాల ముక్కోటి దేవాలయంలో కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో అగస్తేశ్వర స్వామి వారికి విభూదితో అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆనందవల్లి సమేత ఆగస్తీశ్వరస్వామి వారి ముక్కోటి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం మయూర వాహనంపై శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి కొలువై విహరించారు. భక్తులను అనుగ్రహించారు. ముక్కోటి దేవతలకు పితామహులైన ఆదిదంపతులు సోమ



వారం రాత్రి సింహ వాహనంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. స్వర్ణ ముఖి నది తీరాన వెలసిన అగస్తేశ్వరస్వామి ఆలయంలో సింహవాహనం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలు విచ్చేసి స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీఆనందవల్లి సమేత ఆగస్తీశ్వరస్వామి వారి ముక్కోటి బ్రహ్మోత్సవములు సోమవారం ఉదయం స్వామివారికి పసుపు, కుంకుమ, చందనం సుగంధ భరిత ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, పలు రకాల పుష్పాలతో, బంగారు ఆభరణాలతో శివపార్వతులను అందంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించారు. సాయంత్రం సింహా వాహనంపై శివపార్వతులు మాడవీధులలో వివరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శివపార్వతులను దర్శించుకుని తరించారు. శనివారం జరగబోవు రుద్ర పాదాల ముక్కోటి దర్శనానికి భారీగా తరలివచ్చే భక్తుల కొరకు సౌకర్యార్థం అన్నిఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త రఘురామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రఘురామిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య స్వామి, అర్చకులు ప్రసాద్ స్వామి, సహాయ అర్చకులు హేమంత్ స్వామి, భక్తులు, తొండవాడ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏడుకొండలపై ఏడడుగుల మహిళ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన శ్రీలంక మాజీ క్రీడాకారుని. ఏడు అడుగులు ఎత్తు ఉన్న ఆ మహిళకు దేవుడిచ్చిన వరం. శ్రీలంక నెట్‌బాల్ క్రీడలో అంతర్జాతీయంగా గుర్తింపుపొందిన తర్జని శివలింగం తిరుమల ఏడుకొండలపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అత్యంత ఎత్తైన మహిళగా గుర్తింపు పొందిన తర్జని శివలింగం చూసేవారికి వింతగా కనిపించినప్పటికీ శ్రీలంక దేశం నుంచి నెట్ బాల్ క్రీడకు ప్రాతినిధ్యం వహించిన తర్జని శివలింగం ప్రపంచంలో గుర్తింపు సాధించారు.



## వామనామలై పీఠాధిపతికి ఘన స్వాగతం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనానికి వామనామలై పీఠాధిపతి రామానుజ స్వామి తనభక్తుల బృందంతో తిరుమలకు వచ్చారు. ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహన అధికారి అనిల్ కుమార్ సింగల్ శ్రీవారి ఆలయఅర్చకులు పెద్ద మర్యాదతో స్వాగతించారు. బేడీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద వేదమంత్రాలు సేటారితో ఆశీర్వచనం అందించి శ్రీవారి దర్శనం కోసం ఆలయంలోకి మర్యాదలతో తీసుకువెళ్లారు. వామనామలై పీఠాధిపతి రామానుజ స్వామితో పాటు భక్తులు అనేకమంది తరలి వచ్చారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు టిటిడి కార్యనిర్వహణ అధికారి అనిల్ కుమార్ సింగల్ తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.





## ఘనంగా పాలక మండలి సభ్యుని ప్రమాణ స్వీకారం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పాలక మండలి సభ్యుని ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పాలకమండలి సభ్యులుగా లక్ష్మీనారాయణ శ్రీమేధా గురుదక్షిణామూర్తి సన్నిధానంలో ఆలయ ఈఓ బాపిరెడ్డి, పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. నారా రోహిత్ దంపతులు ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ బాపిరెడ్డి, బిజెపి నాయకులు కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఏపి ఆర్ సెట్ ప్రవేశ పరీక్షలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అదేశాల మేరకు పద్మావతి మహిళా యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2024-25కు సంబంధించిన ఏపీ ఆర్ సెట్ ప్రవేశ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు ఏపీలో 13 సెంటర్లు, తెలంగాణలో 1 సెంటర్లో నిర్వహిస్తున్నట్లు ఏపి ఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ ఉష తెలిపారు. 5,752 మంది అభ్యర్థులు ప్రవేశ పరీక్షా కోసం అప్లై చేసుకున్నారు. ఈ ప్రవేశ పరీక్షా 3, 4, 6, 7 తేదీలలో 7 స్లాట్స్‌లో ఉదయం, మధ్యహ్నం జరుగుతాయన్నారు. మొత్తం 65 కోర్సులకు గాను ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ ఆన్లైన్ ద్వారా పరీక్షను ప్రారంభించారు. ఈ పరీక్షకు అన్నీ సెంటెర్లో 90శాతం విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఏపీ ఆర్‌సెట్ కోకన్వీనర్ ప్రొఫెసర్ జాన్ సుష్మ పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.



## ముక్కంటిని దర్శించుకున్న నారా రోహిత్ దంపతులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** సినీ నటులు నిర్మాత నారారోహిత్ దంపతులు సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఇటీవల వివాహం చేసుకున్న నారా రోహిత్ శ్రీకాళహస్తీశ్వరాలయానికి చేరుకోవడంతో పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. స్వామి అమ్మల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో నూతన వధూవరులకు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, బిజెపి నాయకులు కోలా ఆనంద్, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ కుమార్, పలువు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## తిరుచానూరు బ్రహ్మోత్సవాలు, రాష్ట్రపతి దర్శన పర్యటన భద్రతపై ఎస్పీ సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, అలాగే త్వరలో తిరుచానూరు ఆలయ దర్శన పర్యటనకు విచ్చేయనున్న భారత రాష్ట్రపతి భద్రతా చర్యలపై సోమవారం జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ "బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రతి విభాగం సమన్వయంతో క్షుణ్ణమైన ప్రణాళికతో పనిచేయాలి. భక్తుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి," అని సూచించారు. అలాగే రాష్ట్రపతి దర్శన పర్యటన సందర్భంగా అన్ని భద్రతా విభాగాలు పరస్పర సమన్వయంతో, అత్యధిక అప్రమత్తతతో వ్యవహరించాలని, ఏ చిన్న లోపం జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్, పార్కింగ్, షక్తి టీమ్ పర్యవేక్షణ మహిళా భక్తుల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, ఐ.రామకృష్ణ (తిరుమల), నాగభూషణరావు (క్రైమ్), శ్రీనివాసరావు (సాయుధ దళం), డి.యస్.పీలు వెంకటనారాయణ (యస్‌బి), భక్తవత్సలం (తిరుపతి), ప్రసాద్ (చంద్రగిరి), రామకృష్ణ ఆచారి (ట్రాఫిక్) తదితర అధికారులు పాల్గొన్నారు.

## 5న శ్రీ కపిలేశ్వరాలయంలో అన్నాభిషేకం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 5వ తేదీన కార్తీక పౌర్ణమి పర్వదినాన అన్నాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 2 గంటలకు సుప్రభాతంతో మేల్కొలిపి, 2.30 నుంచి 4.30 గంటల వరకు అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపడతారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు భక్తులకు అన్నలింగ దర్శనం కల్పిస్తారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఏకాంతంగా అన్నలింగ ఉద్వాసన చేపడతారు. శుద్ధి అనంతరం రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు సుగంధద్రవ్య అభిషేకం ఏకాంతంగా నిర్వహిస్తారు.

## 5న తిరుమలలో కార్తీక పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో నవంబర్ 5న కార్తీక పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ఆ నాటి రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్పస్వామివారు సువర్ణకాంతు లీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా రికార్డులు ఉండాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా రికార్డ్ కలిగి ఉండాలని సిఐ హనుమంతప్ప అన్నారు. కార్వేటినగరంలోని సిఐ కార్యాలయంలో మీడియాతో సిఐ హనుమంతప్ప మాట్లాడుతూ మితిమీరిన వేగంతో తనే పోయినా,ఎదుటివారి ప్రాణం పోయినా పర్వాలేదు అనే వేగంతో రోడ్డుపై దూసుకుపోయెలా వాహనాలు నడిపే యువతకు అలాగే చిన్న పిల్లలు వాహనాలు నడిపేందుకు అనుమతిస్తున్న తల్లిదండ్రులను హెచ్చరిస్తూ తప్పనిసరిగా వాహనాలను నడిపేందుకు అనుమతి పత్రాలు ఉండాలన్నారు. తమ పిల్లలు సమాజంలో ఎలాంటి పరిస్థితులకు అలవాటు పడుతున్నారో ఇంట బయట గమనిస్తూ తల్లిదండ్రులు బాధ్యతగా చూసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు నడిపేందుకు అనుమతి ఇచ్చిన తల్లిదండ్రులకు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ట్రాక్టర్లకు ట్రాలీలకు ముందు వెనుక రేడియం స్టిక్కర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనాలను మితిమీరిన వేగంతో వెళుతున్న లేదా చిన్న పిల్లలు వాహనం నడుపుతున్న ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఎవ్వరైనా సరే ఫోటో తీసి పంపవచ్చని గోప్యంగా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే 10,000 అపరాధ రసం వసూలు చేయడం చెప్పండి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ పంప్ ప్రారంభించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి కొండ గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన హెచ్పి పెట్రోల్ బంకును మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి, సత్య వేడు నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్, ఎంపీపీ అనిత చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. వింజం పంచాయతీ గూడలూరుకు చెందిన వ్యాపారవేత్త కే సుబ్రహ్మణ్యం రెడ్డి కి చెందిన పెట్రోల్ బంకును సిద్దేశ్వర స్వామి కొండ చుట్టుపక్కల గ్రామస్తుల సౌకర్యార్థం నిర్మించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వెంకటరెడ్డి, ఎంపీపీ అనిత, సీనియర్ నాయకులు ముని రాజారెడ్డి, చిన్నమ రెడ్డి, ఏకాంబరం, కిషోర్ రెడ్డి సర్పంచ్ రామక్క గోవిందన్, హనీఫ్ భాష, నేతలు అయిలు రెడ్డి, చంద్రారెడ్డి, రామచంద్ర రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, శ్రీరాముల్ రెడ్డి, గజేంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందన్, దేవా అలియాస్ సుబ్రహ్మణ్యం, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూటల్ ప్రారంభం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆర్టీసీ బస్టాండ్, జాతీయ జెండా, ప్రైవేట్ బస్టాండ్ వద్ద ప్యూర్ వెజ్ మిధునం శాఖాహారం హెూటల్‌ను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి చేతులమీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభించారు.



## పద్మ సరస్సు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరించిన నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ కసరత్తులను అడ్డుకొనడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని కార్వేటి నగర మండలం పద్మ సరస్సు పంచాయతీలో సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు పరచడానికి కోటి సంతకాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, నగరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయ వర్మ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందు రాజు, ఎంపీటీసీ. కమలమ్మ, నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర్లు , మండల ఎస్టీ విభాగం అధ్యక్షులు షణ్ముగం, రాజా, సుద్దగుంట గోపి , మురళి, ధన యాదవ్ , పయని రెడ్డి , అరుణా, కుప్పయ్య, స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యం లో 'కోటి సంతకాల సేకరణ

సూళ్లూరుపేట : రూరల్, మేజర్, న్యూస్ ... తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్యర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కడపత్ర, కెసియన్ గుంట, ఇలుపూరు, పంచాయితీలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంలా ప్రజల వద్దకు తీసుకుపోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, బడుగు బలహీన వర్గాల విధ్యార్డుల కోసం రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి అందు 5 కాలేజీ పూర్తి చేసి మిగిలిన 12 కాలేజీలు వివిధ దశలలో నిర్మాణాలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కన్ను కాలేజీల మీద పడింది. ఆ కాలేజీలను ప్రైవేటు పరం చేసి పేద విద్యార్థులకు మెడికల్ కోర్స్ అందని ద్రాక్షా లా అయిపోతుందని అన్నారు. ప్రవేట్ పరం కాకుండ చూసేందుకు జగన్ మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకు వెల్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి, జెట్టి వేణు, కృపాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఇలుపురు సర్పంచ్ తేరె క్రిష్టయ్య, యుగంధర్, నాయకులు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గాదిపాకల గోపీనాథ్‌ను సన్మానించిన శ్రీకాళహస్తి పూర్వ విద్యార్థులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి పాలకమండలి సభ్యులు గాది పాకల గోపినాథ్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌పిబి ఎస్.జడ్పీ హైస్కూల్ 1987-88 సంవత్సరం పదో వ తరగతి చదివిన ఇ. సెక్షన్ బ్యాచ్ తోటి విద్యార్థులు స్నేహితులు ఘనంగా సన్మానించారు. తమలో ఒకటిగా చదువుకున్న గోపీనాథ్ కు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా ఎన్నికవ్వడం సంతోషంగా వ్యక్తం చేశారు. సుమారు 37 సంవత్సరాలు



తర్వాత మళ్లీ అందరం మేము చదివిన స్కూల్లోనే ఒక్క దగ్గర కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యుడు గోపినాథ్ మాట్లాడుతూ నాతోపాటు చదివిన నాతోటి విద్యార్థులు ఆహ్వానం వరకు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. నా స్నేహితులు అభినందనలు సహాయ సహకారాలు ఇలానే ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్ని అన్నారు. నాతోటి చదువుకున్న విద్యార్థులలో నా స్నేహితులు నలుగురు దేవస్థానంలో సెక్యూరిటీ గార్డ్ లుగా వివిధ శాఖ లలో పనిచేస్తున్నారని వారికి వయసు కూడా పైపడి పోయిందని వారి ఆరోగ్యం వయసు దృష్టిలో ఉంచుకొని ఆలయంలోనే మరో శాఖలో ఉద్యోగంలో నిర్వహించుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలానే నేను చదువుకున్న ఈ పాఠశాలను అభివృద్ధికి తన ధనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ సుబ్రహ్మణ్యం, షాకీర్ ఆలీ,హరీష్ రాయల్,, నాగ శేషు, ప్రసాద్ స్వామి, బాల,అన్నపూర్ణ శ్రీధర్, మధు, శేఖర్ నాయుడు, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు కోడి పందె రాయుళ్ల అరెస్టు

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** కోడిపందేలు ఆడుతున్న ముగ్గురు కోడి రాయుళ్ల ను అదుపులోకి తీసుకొని రూ.2100 నగదు, 2 కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... రొంపిచెర్ల మండలంలోని బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ, స్టోన్ క్రషర్ వద్ద ఉన్న మామిడి తోటలో కోడిపందాలు ఆడుతున్నారని అందిన రహస్య సమాచారం మేరకు దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి దగ్గర నుండి రూ.2100 నగదును, రెండు కోళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ సుబ్బారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో పారిశుధ్యంపై చర్యలు చేపట్టాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మునిసిపల్ కమిషనర్ ను శ్రీకాళహస్తి పట్టణం జనసేన పార్టీ నాయకులు కలిశారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఇటీవలి వర్షాలు మొంథా తుఫాను ప్రభావంతో శ్రీకాళహస్తి పట్టణంలో అనేక ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు పెరుగుదల తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నాయకులు, మునిసిపల్ కమిషనర్ వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ం పట్టణ ప్రజలు డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచి ఫాగింగ్, శానిటేషన్, క్లీనింగ్ కార్యక్రమాలు తక్షణమే ప్రారంభించాలన్నారు. పట్టణంలో కుక్కలు, పందులు బెడద తీవ్రంగా పెరుగుతుండటంతో, పిల్లలు, వృద్ధులు కుక్కలు దాడులకు గురవడం, పందులు రహదారులపై సంచరిస్తూ అసౌకర్యం కలిగించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఈ సమస్యలను అరికట్టేందుకు కుక్కలు పట్టింపు, టీకా కార్యక్రమాలు, పందులు నిర్మూలన చర్యలు తక్షణమే చేపట్టాలని మునిసిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, జయప్రకాష్, మాధవ మహేష్, దినేష్, సురేష్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ రిటైర్ పరిపాలన అధికారి సరస్వతమ్మ ఆకస్మిక మృతి



**పలమనేరు మేజర్‌న్యూస్:** జ్యుడీషియల్ డిపార్ట్మెంట్లో పరిపాలన అధికారిగా పనిచేసి పదవీ విరమణ చెందిన సరస్వతమ్మ గుండెపోటుతో సోమవారం మధ్యాహ్నంచిత్తూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించారు. ఆమె అంత్యక్రియలు స్థానిక పాతపేట రజక వీధిలో మంగళవారం మధ్యాహ్నం వారి స్వగృహం నందు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వారి భర్త కన్నయ్య గిరిజన సంక్షేమ శాఖా కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ చెందారు. వారి కుమార్తె తిరుపతిలో స్థిరపడ్డారు. వారి కుమారుడు హైదరాబాదులో ఒక ప్రైవేట్ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తున్నారు. సరస్వతి పుంగనూరు, పలమనేరు,చిత్తూరు కోర్టులలో వివిధ హెూదాలలో పనిచేసి పరిపాలన అధికారిగా పదవీ విరమణ చెందారు. ఆమె చిత్తూరు జిల్లా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘంలో కార్యవర్గ సభ్యురాలుగా విశేషమైన సేవలు అందించారని,గిరిజనుల అభ్యున్నతి కోసం ఆమె స్వచ్ఛందంగా కృషి చేశారని ఆమె మృతి సమాజానికి తీరని లోటు అని ,ఆమె ఆకస్మిక మృతి పట్ల జిల్లా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.వి రమణ, సిపి ప్రకాష్, కౌన్సిలర్ కే.ఎం నాగరాజు, కార్యవర్గ సభ్యులు తిరుమలరావు, యువరాజు, నేతాజీ, డాక్టర్ అరుణ్, సురేష్ తదితరులు ఆమె మృతికి సంతాపాన్ని తెలియజేశారు.

## పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారుల వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పీజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. పీజిఆర్ఎస్‌లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రైన్ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీతో పాటు డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివశంకర్ నాయక్, రోజ్ మాండ్, సుధారాణి ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, సిబ్బంది రసీదులు అందించారు.



## డ్రగ్స్ దందాలో జగన్ రింగ్ మాస్టర్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థి లోకమే లక్ష్యంగా వైసిపి నాయకులు డ్రగ్స్ వ్యాపారం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్ఠను బజారుకీడ్చాలని చూస్తున్న డ్రగ్స్ ముఠాలకు మాస్టర్ మైండ్ జగన్ రెడ్డి అయి ఉండవచ్చు అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అనుమానం వ్యక్తం చేశారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాల్సిన విద్యార్థి లోకాన్ని, తన స్వార్థం కోసం మత్తులో ముంచెత్తడానికి వైసిపి విద్యార్థి విభాగం విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ దందాను స్వయంగా నిర్వహించడం అత్యంత దుర్మార్గపు చర్య అని ఆరోపించారు. బెంగుళూరు నుండి డ్రగ్స్ తెప్పించి విశాఖపట్నం యువతకు విక్రయించడానికి చరణ్ అనే వ్యక్తి ద్వారా కొండారెడ్డి తెప్పిస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఈగల్ బృందం నిన్న వారిరువురిని అదుపులోకి తీసుకోవడంతో వైసిపి నాయకుల గలీజు బుద్ధి మరోసారి ప్రపంచానికి తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, మణి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో తూర్పుపల్లెల్లో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వేనాడు, పరిసర గ్రామాలకు ఇటీవల వచ్చిన మెంతా తుఫాన్ కారణంగా పులికాట్ తీర ప్రాంతంలో దెబ్బ తిన్న విద్యుత్ స్తంభాలతో ఆ గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది అటవీశాఖ అధికారుల నిర్ణయాలు అడ్డంకిగా మారడంతో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ జోక్యంతో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ చేశారు. ఎమ్మెల్యే విజయశ్రీ తక్షణ నిర్ణయంతో వేనాడు మూలపల్లి పాడు కుప్పం ఎరకం టీవీ నగర్, దీవి ప్రాంతాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు దీంతో ఆ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.



## కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు ఆపరేటర్లతో సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో తిరుపతి నుండి వివిధ ప్రాంతాలను నడిచే కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు ఆపరేటర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్. ఆయన మాట్లాడుతూ బస్సు యజమానులు నిర్వాహకు లు మేనేజర్లు తప్పనిసరిగా ప్రయాణికుల సురక్షిత ప్రయాణ అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. డ్రైవర్ల నిరక్ష వల్ల రహదారి ప్రమాదాల సంఖ్య నానాటికి తీవ్రతరం అవుతోందని డ్రైవర్లకు బస్సు బాడీ భద్రత ప్రమాణాల గురించి, వాహన సురక్షిత ప్రమాణాలపై అవగాహన ఉండాలని తెలియ జేశారు. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణా కమిషనరు మనీష్‌కుమార్ సిన్హా ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై నిఘా పెంచాలని ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా బస్సు మేనేజర్లకు భద్రతా అంశాలపై అవగాహన కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు గైకొనపడతాయని ఇప్పటివరకు 13 వాహనాలు స్వాధీన పరుచుకున్నామని అలాగే 50 వాహనాలపై కేసు నమోదు చేశామన్నారు. ఈ సమావేశంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి వనం వెంకట సుబ్రహ్మణ్యం, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, అతికా నాజ్ , పరిపాలన అధికారి విజయకుమార్, యువ కిషోర్, ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్ల సంఘ అధ్యక్షుడు రూపేష్ కుమార్ సెక్రెటరీ ఖాదర్ బాషా పాల్గొన్నారు.



## బూత్‌లలో పార్టీ చేరికలపై దృష్టి సారించాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అన్ని బూత్‌లలో పార్టీ చేరికలు పై దృష్టి సారించాలని మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్ కోరారు.కుప్పం మండల పరిధిలోని గుడ్లనాయనపల్లి, జరుగు పంచాయతీలలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో పార్టీ సమన్వయ కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి నెలా గ్రామ సమన్వయ కమిటి సమావేశాలు తప్పనిసరి అన్ని గ్రామ పంచాయతీల్లో జరగాలని తెలిపారు. గ్రామ సచివాలయాల్లో, ప్రజలకు అందుబాటులో అధికారులతో పాటు నాయకులు వుండాలన్నారు. పంచాయతి సమన్వయకమిటి సభ్యులు రోజుకు ఇద్దరు చొప్పున, సచివాలయాల్లో వుండాలని,అదికారుల పట్ల, ప్రజల పట్ల, గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డా.కంచర్ల శ్రీకాంత్, ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్,మాజీ ఎంపీపీ సాంబశివం,కడ మెంబర్ రామచంద్ర,రెస్కో డైరెక్టర్లు, శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్, సుబ్బు, యూనిట్ ఇన్‌చార్జ్, మురళి, సంతోష్, సర్పంచ్, వేడి, కో క్లస్టర్ ,కో యూనిట్ జనార్ధన్, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, బాలాజీ, కుమార్, సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరు పాల్గొన్నారు.



## ఎరుకల యానాది పేదల కుటుంబాలను ఆదుకోవాలి

### జి.దేముడు కాలనీకి మౌలిక వసతులు కల్పించాలి
### సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ డిమాండ్

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరం రెండవ డివిజన్ పరిధిలో ఉన్న జి.దేముడు కాలనీ గిరిజనులకు తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ డిమాండ్ చేశారు సోమవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కాలనీవాసులతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ మాట్లాడుతూ తిరుపతి రెండవ డివిజన్లో ఉన్నటువంటి జి దేముడు కాలనీలో సుమారు 120 కుటుంబాలు గిరిజనులు 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి కనీస మౌలిక వసతులు అయినటువంటి రోడ్లు త్రాగునీరు కరెంటు మీటర్లు వీధిలైట్లు ఏర్పాటు చేసి గిరిజనులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు తిరుపతి కార్పొరేషన్ నేడు గ్రేటర్ తిరుపతిగా మారుతున్న రోజుల్లో కూడా పేదల బతుకులు కనీస అవసరాలు తీర్చకపోవడం బాధాకరమన్నారు ఎరుకల యానాది కులాలకు చెందిన వారు ప్రభుత్వ భూమిలోనే నివాసం ఉంటున్నారే తప్ప ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన భూమి కాదు కనుక ప్రభుత్వం చొరవ తీసుకొని వారందరికీ ఇంటి పట్టాలు, ఇంటి పన్నులు మంజూరు చేయాలని, కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ అడిషనల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎం శివ, కేవై.రాజా, మహేంద్ర శాఖ కార్యదర్శి మునీశ్వర్ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు నాగరాజు అలివేలమ్మ ఈశ్వరి పాల్గొన్నారు.



## వైఎస్సార్సీపి బలోపేతానికి కృషి చేయాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో వైఎస్సార్సీపి బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషిచేయాలని వైకాపా మున్సిపల్ అధ్యక్షుడు హఫీజ్ కోరారు. సోమవారం మున్సిపాలిటీలోని 7వ వార్డుకు సంబంధించి ఎమ్మెల్సీ భరత్ ఆదేశాలతో నూతన కమిటీల ఎన్నికలను నిర్వహించారు. యన మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి తగినగుర్తింపు లభిస్తుందన్నారు. కాగా 7 వార్డు అధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా వి.కృష్ణ, టీ.మునీంద్రా, నరేష్, సోషల్ మీడియా అధ్యక్షులు రాజాను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు మునిరాజు, కౌన్సిలర్లు మోహన్ రామ్, మణి, రాజ్కుమార్, నాగరాజు పాల్గొన్నారు.



## పెండింగ్లో ఉన్న రూ.6400కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### ప్రభుత్వ వసతు గృహాలలో మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం - ఏఐఎస్ఎఫ్



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ దగ్గర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు యాత్ర 13వ రోజు శ్రీకాళహస్తి పట్టణంలో చేరుకున్న సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు ఏర్పాటుచేసిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు నాసర్ రాష్ట్ర సహాయ కార్యదర్శిలు కుల్లాయిస్వామి నాగభూషణం ఆంధ్ర యూనివర్సిటీ కార్యదర్శి అభి నాయకులు సుమన్ చరణ్ పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు నాసర్ జీ మాట్లాడుతూ ఎన్నికలు సమయంలో విద్యార్థులకు అనేక హామీ ఇచ్చి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం పైన మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెల రోజుల్లో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నారాలోకేష్ ఆహామీ దాదాపు ఒకటిన్నర సంవత్సరం ప్రభుత్వ పరిపాలన పూర్తవుతా ఉన్నా నేటికీ కేవలం హామీగానే మిగిలిపోయింది. తప్ప అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో తుతు మంత్రంగా విడుదల చేసి అవి పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేసిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గగ్గోలు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత 100 శాతం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. ఒకటిన్నర సంవత్సరం పూర్తవుతా ఉన్న జీవో నెంబర్ 77 రద్దు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాలలో ఖాళీగాఉన్న టీచర్ లెక్చరర్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురంలో ఈనెల 12వ తేదీ ముగింపు సభ నిర్వహిస్తామని ఈ సభ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శివ అభి చైతు ముఖేష్ ప్రదీప్ ప్రసాద్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు వెయింగ్ మెషిన్ల పంపిణీ


**జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతిబ్యూరో, మేజర్ న్యూస్:** అంగన్వాడి కేంద్రాలకు జిల్లాలో పోషణ పిల్లల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో భాగంగా టాటా ట్రస్ట్స్ సహకారంతో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారు ఐసిడిఎస్ ప్రాజెక్టులకు గాను 734 డిజిటల్ వెయింగ్ మెషిన్ల పంపిణీ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఐ సి డి ఎస్ వారికి అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ మరియు టాటా ట్రస్ట్స్ సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు పిల్లలు గర్భిణీ స్త్రీల పోషకాహార స్థితిని సమయానుకూలంగా తెలుసుకోవడంలో ఈ డిజిటల్ వెయింగ్ మెషిన్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సుమారు 9 లక్షలు విలువ గల 734 డిజిటల్ వెయింగ్ మెషిన్లు అందించిన విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు ఈ డిజిటల్ వెయింగ్ మెషిన్లు ఆంగన్‌వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు పిల్లల గర్భిణీ స్త్రీల బరువు పోషక స్థితిని ఖచ్చితంగా కొలవడానికి, పర్యవేక్షించడానికి ఉపయోగపడతాయని దీని ద్వారా జిల్లా వ్యాప్తంగా పోషణా ఫలితాలు మెరుగుపడనున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వసంతబాయి, టాటా ట్రస్ట్స్ జిల్లా ప్రోగ్రాం అధికారి అమరావతి, ప్రోగ్రామ్ అసోసియేట్ వరలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు
# రొంపిచెర్ల విద్యార్థి ఎంపిక



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని అమరావతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు రొంపిచెర్ల మండల విద్యార్థి ఎంపిక అయినట్లు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మీ తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న నిఖిల్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పలు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని మండల, నియోజక వర్గ, జిల్లా స్థాయిలో వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన నిఖిల్ ను రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26 నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఆవరణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగే పోటీల లో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నిఖిల్ ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో
# "ప్రజా సమస్యల పరిష్కార వేదికకు123 ఫిర్యాదులు

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వయంగా విని, అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలపై ఎస్పీ ప్రత్యక్షంగా విచారణ జరిపి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ చట్టపరమైన పరిష్కారం తక్షణం అందించాలనీ, ఫిర్యాదుల పరిష్కారంలో ఏ ఆలస్యం చేయరాదని స్పష్టంగా ఆదేశించారు. నడవలేని స్థితిలో వచ్చిన వారు, దివ్యాంగులు వ్యక్తిగతంగా హాజరు కావడం కష్టమైన సందర్భాల్లోం ఎస్పీ స్వయంగా వారి వద్దకు వెళ్లి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ప్రతి పోలీసు అధికారి ప్రజల సమస్యలను గౌరవంగా విని, బాధ్యతతో పరిష్కరించాలి. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకూడదు," అని అన్నారు. అలాగే జిల్లా కార్యాలయానికి రాలేని ప్రజలు తమ స్థానిక పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్‌డివిజన్ కార్యాలయాల ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని, ఆ ఫిర్యాదులు కూడా "మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో భాగంగా పరిగణించి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్పీ సంబంధిత అధికారులకు "చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదిక లను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలి" అని ఆదేశించారు. సోమవారం మొత్తం 123 ఫిర్యాదులు స్వీకరించబడగా,

వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి, సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు (శాంతి భద్రతలు) రవిమనోహరచారి, ఐ. రామకృష్ణ (తిరుమల), సీఐలు ఇతర పోలీసులు పాల్గొన్నారు.

# ఎరుకల యానాది పేదల కుటుంబాలను ఆదుకోవాలి

**జి.దేముడు కాలనీకి మౌలిక వసతులు కల్పించాలి**
**సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ డిమాండ్**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి నగరం రెండవ డివిజన్ పరిధిలో ఉన్న జి దేముడు కాలనీ గిరిజనులకు తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ డిమాండ్ చేశారు సోమవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యా లయం ఎదుట కాలనీవాసులతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వ హించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ మాట్లాడుతూ తిరుపతి రెండవ డివిజన్లో ఉన్నటువంటి జి దేముడు కాలనీలో సుమారు 120 కుటుంబాలు గిరిజనులు 25 సంవ త్సరాలుగా నివాసం ఉంటున్న వారికి కనీస మౌలిక వసతులు అయినటువంటి రోడ్లు త్రాగునీరు కరెంటు మీటర్లు వీధిలైట్లు ఏర్పాటు చేసి గిరిజనులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు తిరుపతి కార్పొరేషన్ నేడు గ్రేటర్ తిరుపతిగా మారుతున్న రోజుల్లో కూడా పేదల బతుకులు కనీస అవసరాలు తీర్చకపోవడం బాధాకరమన్నారు జి దేవుడు కాలనీ లో ఎక్కువ భాగం మునలి వాళ్లు చిన్నపిల్లలు ఎక్కువగా ఉన్న రాత్రి పూట పాములు తేళ్లతో భయాందోళనకు గురవుతున్నారని అధికారులు తక్షణమే స్పందించి సరైన న్యాయం చేయకపోతే కాలనీవాసులే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నివాసాలు ఉండాల్సిన పరిస్థితి తీసుకురావద్దని ఆయన హెచ్చరిక చేశారు. ఎరుకల యానాది కులాలకు చెందిన వారు ప్రభుత్వ భూమిలోనే నివాసం ఉంటున్నారే తప్ప ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన భూమి కాదు కనుక ప్రభుత్వం చొరవ తీసుకొని వారందరికీ ఇంటి పట్టాలు , ఇంటి పన్నులు మంజూరు చేయాలని, కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ అడిషనల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎం శివ, కే వై రాజా , మహేంద్ర శాఖ కార్యదర్శి మునీశ్వర్ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు నాగరాజు అలివేలమ్మ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో ప్రజల్లో చైతన్యం

**కొత్తచెరువు సర్పంచ్ మహేందర్ రెడ్డి**



**నాయుడుపేట, మేజర్ న్యూస్** ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ ఆర్‌సీపీ పోరాటం ఆగదని మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయటం దుర్మార్గమని కొత్తచెరువు సర్పంచ్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో మొదలుపెట్టిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం ద్వారా.. వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఓజిలి మండల లోని కొత్తచెరువు గ్రామంలో సర్పంచ్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి , రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, జరుగుమల్లి బాబు రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందనిఅన్నారు. కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అనిఅన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు సీఎం చంద్రబాబు అప్పనంగా కట్టబెట్టడాని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోనే 175 నియోజకవర్గాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రాజకీయ కక్షతో సీఎం చంద్రబాబు వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని .. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తన అనుచరులకు కట్టబెట్టడం ద్వారా చంద్రబాబు వేల కోట్ల దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మెడికల్ కళాశాలలో పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు వైద్యం, విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ ఆలోచనతో వారు వైద్య, విద్యకు దూరమవుతారని గ్రామాల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ కోటి సంతకాల సేకరణ అని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లోవ వైకాపా గెలవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, కొత్తచెరువు సర్పంచ్ మహేందర్ రెడ్డి, జరుగుమల్లి బాబు రెడ్డి,కార్యకర్తలు ,అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో వరకట్న నిషేధ చట్టంను పటిష్టంగా అమలు చేయాలి

**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి**



**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** జిల్లాలో వరకట్న నిషేధ చట్టం ను పటిష్టంగా అమలు చేయాలి అని మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ ఆధర్వంలో వరకట్నం చట్ట నిషేధ అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ బోర్డు సమావేశం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారినీ వసంత బాయి నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ.. జిల్లాలో వరకట్నం నిషేధ చట్టం ను పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ఎక్కడైనా వరకట్న వేధింపులకు గురైన మహిళలకు ఈ కమిటీ సభ్యులు వారికి న్యాయ, ఆర్థిక సహాయం అందించగలరని తెలిపారు. ఈ చట్టం ప్రకారం కట్నం తీసుకోవడం, ఇవ్వడం కూడా నేరమని తెలిపారు. వరకట్నం కు సంబంధించి వస్తువు కానీ ఆస్తినీ గాని అగ్రిమెంట్ వంటివి కూడా తీసుకొని ఎడల ఇది నేరముగా పరిగణించబడుతుందని అన్నారు. మహిళలు ఎవరైనా వేధింపులకు గురి అయినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 181 ఫోన్ చేసి ప్రభుత్వం ద్వారా సహాయం పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు తమీర్ అహ్మద్, డి ఎం సి క్రిష్ణ లీగల్ కౌన్సిలర్ రోజా రమణి, మంజరి, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు